క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారం



బోరు వద్ద నీరు పట్టుకుంటున్న కాలనీ వాసులు

కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలోని కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించినట్లు సర్పంచ్ శివరాముడు సోమవారం తెలిపారు. కొద్ది రోజులుగా నీటి సమస్యతో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారన్నారు. రూ.80 వేల వ్యయంతో కొత్తగా బోరు వేసి మోటార్ అమర్చి తాగునీటి పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్ల పంపిణీ



ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేస్తున్న డాక్టర్

కోవెలకుంట్ల: జాతీయ ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయంలో సోమవారం వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేశారు. ఫైలేరియాతో బాధపడుతున్న ముగ్గురికి టబ్బు, మగ్గు, సబ్బు, అయింట్‌మెంట్, టవల్‌తో కూడిన కిట్లను మాయలూరు పీహెచ్‌సీ డాక్టర్ రాబర్ట్‌కెన్నెడి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ విశ్వనాథం, హెల్త్ సూపర్‌వైజర్ మునిస్వామి, ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పలకలు, ప్యాడ్‌ల పంపిణీ



విద్యార్థులకు పలకలు అందజేస్తున్న దృశ్యం

డోన్ టౌన్: పట్టణ సమీపంలోని వెంకటనాయునిపల్లె ఎంపీపీ(మెయిన్) పాఠశాల విద్యార్థులకు టీచర్ ఖాజాబీ, కానిస్టేబుల్ కాశీంవలి దంపతులు తమ కుమారుడు అర్హాన్ పుట్టిన రోజును పురస్కరించుకుని సోమవారం పలకలు, పరీక్షల ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రంగనాథ్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

అనాథ మహిళకు అంత్యక్రియలు

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన కె.లక్ష్మమ్మ (48) అనారోగ్యంతో మరణించింది. ఆమె భర్త కొంత కాలం క్రితమే మరణించడ, బంధువులు ఎవరూ లేకపోవడంతో మృతురాలి కుమార్తె వెంకటలక్ష్మమ్మ విన్నపం మేరకు ఆ నల్లుగు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వన్నూర్ బాషా బృందం స్పందించింది. లక్ష్మమ్మ మృతదేహాన్ని శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీరాఘవ, సద్దాం, యూసుఫ్, అక్బర్, మాబాషా, నాగరాజు పాల్గొన్నారు.

గడ్డి వాముల దగ్ధం

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి గడ్డివాములు దగ్ధమయ్యాయి. ముక్కమల్ల గ్రామానికి చెందిన రైతులు బాషా, మహేశ్వర్ రెడ్డి ఆకుమల్ల గ్రామంలో సొప్ప కొనుగోలు చేసి వాములు వేసుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి నిప్పు పెట్టాడు. గమనించిన గ్రామస్తులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వారు గ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దాదాపు రూ.20 వేల విలువైన సొప్ప కాలిపోయిందని రైతులు తెలిపారు.

హైదరాబాదుకు వెళ్లి పింఛన్ అందజేత



వరలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి

కోవెలకుంట్ల: హైదరాబాదులో చదువుకుంటున్న వల్లంపాడు గ్రామానికి చెందిన వరలక్ష్మికి సచివాలయ ఉద్యోగి అశోక్ కుమార్‌రెడ్డి సోమవారం అక్కడికి వెళ్లి పింఛన్ అందచేశారు. వరలక్ష్మి గ్రహణం మొర్రి వ్యాధితో బాధ పడుతోంది. హైదరాబాదులోని ప్రత్యేక అవసరాల పిల్లల పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. ప్రతినెలా వలంటీర్ తిరుపతయ్య హైదరాబాదుకు వెళ్లి రూ.3 వేల పింఛన్ అందజేసేవాడు. ఎన్నికల కమిషన్ వలంటీర్లను పింఛన్ పంపిణీకి దూరం పెట్టడంతో సచివాలయ పంచాయతీ కార్యదర్శి అశోక్ హైదరాబాదుకు వెళ్లి బాలికకు పింఛన్ అందజేశారు.

ఇఫ్తార్ విందు

సంజామల: మండల పరిధిలోని పేరుసోముల గ్రామంలో ముస్లింలకు సోమవారం వైస్ ఎంపీపీ చిన్నబాబు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

తొలగిన గొండ్రవాగు బ్రిడ్జి కష్టాలు

- పట్టించుకోని గత పాలకులు
- 2019 ఎన్నికల ప్రచారంలో కాటసాని దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు
- అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి నిర్మించిన ఎమ్మెల్యే
- సమస్య పరిష్కారం కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు



నేడు: సంజామలలో రూ.50 లక్షలతో నిర్మించిన గొండ్రవాగు పైపు కల్వర్టు బ్రిడ్జి



నాడు: వర్షాకాలంలో వాగు దాటేందుకు ఇబ్బంది పడుతున్న ప్రజలు

కోవెలకుంట్ల – తాడిపత్రి ప్రధాన రహదారిలో మండల కేంద్రం సంజామల ఉంది. మండల కేంద్రం చివరలో గొండ్రవాగు ఉంది. వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలు ఆ రహదారికి రెండు లేదా మూడు రోజులు సెలవు ప్రకటించినట్లే. చుట్టుపక్కన గ్రామాలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే ఇబ్బందులు పడేవారు. గతంలో చాలాసార్లు ప్రజలు గొండ్రవాగు కష్టాల గురించి విన్నవించినా అప్పటి పాలకులు పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీని నెరవేర్చాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. సంజామల గొండ్రవాగు పైపు కల్వర్టు బ్రిడ్జికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించారు. పనులు పూర్తై ప్రస్తుతం ప్రయాణం సాఫీగా సాగుతోంది. అలాగే ఈ ప్రభుత్వంలో సంజామలకు దాదాపు రూ.6.62 కోట్లు వెచ్చించి సచివాలయం, రైతుభరోసా కేంద్రం, ఏరియా ఆసుపత్రి, ఎంపీడీఓ కార్యాలయ భవనాలు నిర్మించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కానాల, మంగపల్లె, గిద్దలూరు గ్రామ ప్రజలు మండల కేంద్రం సంజామలకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు. వర్షం కురిసిందంటే రెండు, మూడు రోజులు వాహనాల రాకపోకలు నిలిచిపోయేవి. 2019 ఎన్నికల సమయంలో ప్రచారం నిమిత్తం సంజామలకు వచ్చిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని గొండ్రవాగు సమస్య తీర్చి బ్రిడ్జి నిర్మించాలని నాయకులు, ప్రజలు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే రామిరెడ్డి గొండ్రవాగు బ్రిడ్జి మీద ప్రత్యేక శ్రద్ధ చూపించి నిధులు మంజూరు చేయించారు. పైపు కల్వర్టు బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి. రాకపోకలు సాఫీగా సాగుతుండటంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్త చేస్తున్నారు. – సంజామల

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు



గొండ్రవాగు బ్రిడ్జి నిర్మించాలని కాటసాని రామిరెడ్డిని కోరాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పనులు చేద్దామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. పనులు పూర్తి అయ్యాయి. ఇప్పుడు వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బంది లేదు. వాహనదారుల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి వేయడం సంతోషంగా ఉంది. – గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి

సమస్య పరిష్కారమైంది



వర్షాకాలంలో గొండ్రవాగు దాటాలంటే ఇబ్బంది పడేవాళ్లం. వాహనాల రాకపోకలు నిలిచిపోయేవి. ఏ దారి నుంచి వెళ్లాలో అర్థమయ్యేది కాదు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బ్రిడ్జి సమస్యను పరిష్కరించడం సంతోషకరం. – మిద్దె పెద్ద ఓబులేసు, సంజామల

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: సంక్షేమం, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు మూర్తుజావలీ, ఖాజా హుసేన్, డైరెక్టర్ గిద్దంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో ఎంపీటీసీ మునేశ్వర్‌రెడ్డి, గ్రామ నాయకులు బలరాముడు, ముద్దుస్వామి, రమణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు లక్ష్మిరెడ్డి, సురేష్, చిన్న నాయుడు, నాగరాజు, నాయుడు, మధు శేఖర్, మధు పాల్గొన్నారు.

సంతాపం

అవుకు: మండల పరిధిలోని గడ్డమేకులపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాసారి తొలిసన్న(52) గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డితో కలిసి సోమవారం గ్రామానికి వెళ్లి తొలిసన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, చిత్రంలో జెడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: త్వరలో జరుగబోయే సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో వారు వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని విలేకరులతో మాట్లాడారు. ఈనెల 16న బందార్లపల్లె, తుమ్మలపెంట, గొర్విమానుపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నామన్నారు. సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మరోసారి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు న్యాయం చేశామన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కనిపిస్తోందన్నారు. టీడీపీ హయాంలో ఎన్నికలకు ఏడాది ముందు ఆఘమేఘాల మీద సీసీ రోడ్లు వేసి వదిలేసి కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేక పోయారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారు వేసిన సీసీ రోడ్లకు బిల్లులు చెల్లించిందన్నారు. మళ్లీ ఏదో చేసేస్తామని టీడీపీ నాయకులు గ్రామాల బాట పడుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. బనగానపల్లె నియోజకవర్గాన్ని తక్కువ సమయంలో అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపించామన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు సత్తిగారి రామిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు

బనగానపల్లె: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన 33 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం సాయంత్రం తన స్వగృహంలో పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

ఇల్లూరుకొత్తపేట వాసులు..

ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకులు నరహరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామిరెడ్డి తనయుడు ఓబులరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో సుభాన్, జాఫర్, సత్యం, వలి, సైకిల్ షాపు బాషా, కిరణ్, హుస్సేన్‌వలి, పాంషావలి, అలీహుస్సేన్, చిన్న హుస్సేన్ వలి, అలీఖాన్, అలీఖాసీం, రాము మరికొందరు చేరారు.

రాచవాండ్లపల్లెలో వైఎస్సార్‌సీపీ ప్రచారం

ప్యాపిలి: మండల పరిధిలోని రాచవాండ్లపల్లెలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, నేరేడుచెర్ల సర్పంచ్ అనిల్, నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, జంగం చంద్రశేఖర్ తదితరులు ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

డ్రైనేజీలను ఆక్రమిస్తే కూల్చివేస్తాం

డోన్: ప్రధాన వీధుల్లోని డ్రైనేజీలను ఆక్రమిస్తే కూలగొడతామని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం హెచ్చరించారు. పట్టణంలోని 19వ వార్డులో డీఈ రసూల్, ఏఈ సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషాలతో కలిసి ఆయన సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. టీచర్స్ కాలనీ, శ్రీరాం నగర్ సచివాలయాల పరిధిలో పలు వీధుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలపై నిర్మించిన ఆక్రమణలను కూల్చివేయాలని సిబ్బందిని ఆదేశించారు.

అమావాస్య పూజలు

బేతంచెర్ల: పట్టణంలోని బైటిపేటలో గాడు బావి వీరాంజనేయస్వామి, గౌరి పేటలో ఆంజనేయ స్వామి, పలక చింతమాను, కనుమ ఆంజనేయ స్వామి ఆలయాల్లో సోమవారం అమావాస్య పూజలు నిర్వహించారు. ఉదయం ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, సింధూర అర్చన, ఆకు పూజ, మహామంగళహారతి నిర్వహించారు.

మంత్రిని విమర్శించే అర్హత టీడీపీ నాయకులకు లేదు



మాట్లాడుతున్న ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్

డోన్: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విమర్శించే అర్హత టీడీపీ నాయకులకు లేదని ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేశ్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్ అన్నారు. మంత్రి స్వగృహంలో సోమవారం వారు మాట్లాడుతూ టీడీపీ బీసీ సంఘం జాతీయ కార్యదర్శిగా చెప్పుకుంటున్న ఓ వ్యక్తి కుటుంబ సభ్యులు టీడీపీ హయాంలో వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను బినామీ పేర్లతో స్వాహా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి బుగ్గనపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మి వేయడమే నన్నారు. బుగ్గన స్థాయి మరచి మాట్లాడుతున్నారని గగ్గోలు పెడుతున్న మరో టీడీపీ నాయకుడు పట్టణంలోని వక్ఫ్ బోర్డుతో పాటు కోట్ల హరిసర్వోత్తమ రెడ్డి కాలనీలో భూకబ్జాలకు పాల్పడిన విషయాన్ని ప్రజలు మరచి పోలేదన్నారు. స్వశక్తితో రాజకీయాల్లో ఎదిగిన మంత్రిని విమర్శించే స్థాయి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు కూడా లేదన్నారు. అధిష్టానం కోరితేనే డోన్‌లో పోటీ చేస్తున్నామని ఒకసారి, ప్రజలు కోరితేనే వచ్చామని మరోసారి పొంతన లేని మాటలు చెబుతున్న కోట్ల దంపతులు 2014 తర్వాత ఎవరిని అడిగి నియోజకవర్గం వదలి వెళ్లారని ప్రశ్నించారు. తాను టీడీపీలో చేరుతున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను సప్తశైల రాజేశ్ ఖండించారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని విడిచి పెట్టి పోయే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుసేన్, నాయకులు దినేశ్ గౌడ్, సోమేశ్ యాదవ్, ఆర్‌ఈ రాజవర్ధన్, పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, కౌన్సిలర్లు మహేశ్వర్ రెడ్డి, రైల్వే నాగేంద్ర, మేకల రాజు, మల్యాల శ్రీనివాసరెడ్డి, పెద్దయ్య, తిరుపతయ్య, డీలర్ కృష్ణ, పెయింటర్ వెంకటేశ్, మేడా రఘు, వంశీ, గేట్‌పైరాజు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



రాజీనామా చేసిన పలుకూరు వలంటీర్లు

బనగానపల్లె రూరల్/సంజామల/అవుకు: వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాల బాట పట్టారు. తమను పింఛన్ల పంపిణీకి దూరం పెట్టడంతో మనస్తాపం చెందిన పలువురు వలంటీర్లు తమ రాజీనామాలను సోమవారం పంచాయతీ, సచివాలయ అధికారులకు అందజేశారు. బనగానపల్లె మండలంలో 49 మంది, సంజామల మండలంలో 17, అవుకు మండలంలో 14 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా కేవలం గౌరవ వేతనంతోనే సంక్షేమ ఫలాలను అందిస్తున్న తమపై జనసేన టీడీపీ నాయకులు అభాండాలు వేయడం కలచి వేసిందన్నారు. రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేసి తమపై కక్ష్య కట్టిన పార్టీలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు.



సంజామల ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న గిద్దలూరు వలంటీర్లు



అవుకు ఎంపీడీఓ మల్‌రెడ్డికి రాజీనామా పత్రాలను అందిస్తున్న శింగనపల్లె వలంటీర్లు

బుగ్గన తనయుడి విస్తృత ప్రచారం



వెంకటనాయునిపల్లెలో తన తండ్రికి ఓటు వేయాలని కోరుతున్న అర్జున్‌రెడ్డి



పార్టీలో చేరిన బి.రామదుర్గం గ్రామస్తులతో అర్జున్‌రెడ్డి

డోన్: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్‌రెడ్డి తన తండ్రి విజయానికి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి తన తండ్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. అలాగే వెంకటనాయునిపల్లెలోనూ ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి పల్లెకు రోడ్లు వేశారని, ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. మరోసారి తన తండ్రిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఆయన వెంట పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్, కౌన్సిలర్లు వెంకటేశ్వరమ్మ, రైల్వే నాగేంద్ర, మేకల విమల, మిట్టా ఉమామహేశ్వరి, శివలక్ష్మి, బోయ సుమలత, కటిక వేణు, పాలుట్ల రఘురాం, నాయకులు కుమ్మరి రాజు, బుర్రు శ్రీధర్, రమేష్, తిరుపతయ్య, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, యువజన విభాగం అధ్యక్షులు ఆర్‌ఈ రాజవర్ధన్, రాజు, రామక్రిష్ణ, జానకిరాం, కుమార్, పెద్ద రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని బండమీది రామదుర్గం గ్రామానికి చెందిన వంద కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపిలో చేరాయి. వారికి అర్జున్‌రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పైఇంటి రాజేష్, శ్రీరాములు, శివన్న, పెద్దలక్ష్మన్న, పులి రామన్న, రామాంజనేయులు, రమేష్, చెన్నయ్య, రంగస్వామి, జయరంగడు, పెద్దన్న, గౌండ రంగన్న, సుదర్శన్, పెద్దరంగన్న, సూరి, క్రిష్ణమూర్తి, జయన్న, పెద్దరామన్న, రవికుమార్, నారాయణ, దుబ్బరంగన్న, లాల్ స్వామి, పులి లక్ష్మన్న, రవీంద్రలతో పాటు మరో 75 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో సర్పంచ్ కురువ నాగన్న, పార్టీ మండల అధ్యక్షులు చిరంజీవి, సింగిల్‌విండో చైర్మన్ తిరుమలరెడ్డి, పార్టీ నాయకులు ఎద్దుపెంట క్రిష్నారెడ్డి, మల్యాల భాస్కర్‌రెడ్డి, యాపదిన్నె నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు పాల్గొన్నారు.



డోన్ స్థానిక షాదీఖానాలో ఏర్పాటు చేసిన ముస్లింల ఇఫ్తార్ విందులో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి

డోన్ టౌన్: ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని ఆర్డీఓ మహేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ప్రభుత్వ ఆదాయం పొందే వారు... ఏ రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనరాదన్నారు. నిబంధనలను అతిక్రమించిన ప్యాపిలి రేషన్ డీలర్ రాజా రవికాంత్, బూరుగల, జలదుర్గం వలంటీర్లు చిన్నదేవుడు, వెంకటమహేంద్ర కుమార్, డోన్ మండలం వెంకటనాయునిపల్లె వలంటీర్ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ మన్సూర్ అలిఖాన్, మేటి మధులను తొలగించామన్నారు. పట్టణంలోని కేవీఎస్ కాలనీ ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడిపై ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



బాధితుడు నరసప్పతో మాట్లాడుతున్న అటవీశాఖ ఉప అధికారి సూర్యచంద్రరాజు

డోన్ టౌన్: పట్టణంలో సంచరిస్తున్న కొండముచ్చు కోతుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ ఉప అధికారి సూర్యచంద్రరాజు సూచించారు. సోమవారం ఇందిరానగర్, నెహ్రూనగర్, కొత్తపేట, పాతపేట తదితర కాలనీల్లో డోన్ ఫారెస్టు రేంజర్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి పర్యటించారు. ఇటీవల కొండముచ్చు దాడిలో గాయపడిన వారిని పరామర్శించారు. ఇంటి బయట అందుబాటులో కర్రలు ఉంచుకోవాలని, కొండముచ్చు కోతులు వచ్చినప్పుడు చేతితో కర్ర పట్టుకుని గట్టిగా అరవాలని సూచించారు. కొండముచ్చును బంధించడానికి బోను ఏర్పాటు చేస్తున్నామని, చిక్కకపోతే శ్రీశైలం వైల్డ్ లైఫ్ రిస్క్యూ టీం సహకారం తీసుకుంటామని చెప్పారు. అనంతరం కొండముచ్చు కోతి సంచరించే శ్రీనివాస థియేటర్, డాక్టర్ రామసుబ్బయ్యతోట, పార్కులు తదితర ప్రాంతాల్లో గాలించారు. మరోసారి కొండముచ్చు కోతులు కన్పిస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. వారి వెంట ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ శివశంకర్, సిబ్బంది ఉన్నారు.

వ్యక్తిపై దాడి

కోవెలకుంట్ల: మండలంలోని కలుగొట్ల గ్రామంలో సుబ్బరాయుడిపై అదే గ్రామానికి చెందిన రామానాయుడు దాడి చేసినట్లు ఏఎస్ఐ సుదర్శన్‌రెడ్డి సోమవారం తెలిపారు. రామానాయుడు ఇంటి సమీపంలో ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నడుపుతుండటంతో పక్కింటి సుబ్బరాయుడు జాగ్రత్తగా పడపాలని సూచించాడు. దీంతో కోపోద్రిక్తుడైన రామానాయుడు ట్రాక్టర్ దిగి వచ్చి సుబ్బరాయుడిని విచక్షణా రహితంగా కొరికి గాయపరిచాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.